# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

**బుధవారం, ఫిబ్రవరి 23, 2011**

**13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- I నంబరు -- 4**

**శక సంవత్సరం – 1932, ఫాల్గుణం – 4**

## WEDNESDAY, THE 23rd FEBRUARY, 2011

**13 L.A. VII SESSION, VOL—I No. - 4**

***4 - Phalgun, 1932 - S.E.***

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(7వ సమావేశం : నాల్గవ రోజు)**

**బుధవారం, ఫిబ్రవరి 23, 2011**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
3. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
4. సభా కార్యక్రమం
5. జీరో అవర్
6. 2011-2012ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ
   (అనుబంధం తెలుగు, ఇంగ్లీషు)
7. ప్రభుత్వ తీర్మానం
   బడ్జెట్ ప్రసంగాన్ని అడ్డుకుంటున్న సభ్యుల సస్పెన్షన్ గురించి
8. ప్రభుత్వ తీర్మానం
   బడ్జెట్ ప్రసంగాన్ని అడ్డుకుంటున్న మరి కొందరు సభ్యుల సస్పెన్షన్ గురించి
9. 2011-2012ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ(కొనసాగింపు)


---------

**(సభ ఉ. 9.00 గం.లకు ప్రారంభమైనది)**
**( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

* * *

**సభా కార్యక్రమం**

**వాయిదా తీర్మానాల అనుమతి గురించి**

MR.DEPUTY SPEAKER: I am in receipt of Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Sri Eatala Rajender Garu and others regarding the need to adopt a resolution for the formation of Telangana State is disallowed.
2. Adjournment Motion given notice of by Sri G.Mallesh Garu and others regarding the hardships being faced by the public due to collapse of electric tower in Adilabad District is disallowed and
3. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the need to adopt a resolution by the Assembly requesting the Union Government to introduce a Bill in Parliament for establishing a separate State is disallowed.

(టిఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని "జై తెలంగాణా - జై జై తెలంగాణా" అని నినాదాలు చేయసాగారు)

There are certain Parliamentary practices. We must follow some Parliamentary practices. What is our contribution towards running the Assembly అనేది కూడా మనం ఒకసారి చూసుకోవాలి. I request all the Hon'ble Members to please realize our contribution towards running the Assembly. గవర్నర్ గారి ధన్యవాదాల తీర్మానం పై మాట్లాడండి అని అనేక సందర్భాల్లో మిమ్మల్ని కోరాను. I have requested you to use the opportunity.

("తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై శాసన సభలో వెంటనే తీర్మానం చేయాలి-టిఆర్ఎస్" అని వ్రాసివున్న పేపర్ ప్లకార్డులను పోడియం వద్దనున్న టిఆర్ఎస్ సభ్యులు ప్రదర్శిస్తూ "జై తెలంగాణా, అసెంబ్లీలో తెలంగాణా తీర్మానం
వెంటనే ప్రవేశ పెట్టాలి" అని నినాదాలు చేయసాగారు)

Rajender Garu, please call back your Members. మీ నిరసనను మీ స్థానాల వద్దకు వెళ్లి తెలపండి. Please protest from there.

(పోడియం వద్దనున్న టిఆర్ఎస్ సభ్యుల నినాదాలు కొనసాగింపు)

(ఈ సందర్భంలో సిపిఐ పార్టీ సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి "అసెంబ్లీలో తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై తీర్మానం చేయాలి – సిపిఐ" అని రాసివున్న ప్లకార్డులను ప్రదర్శించసాగారు)

Rajender Garu, please ask your Members to withdraw from here. Once again, I am requesting the Members to please co-operate. Go back to your seats.

(నినాదాల కొనసాగింపు)

I have already disallowed your Adjournment Motions. The Chair has requested you to co-operate.

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 9.05 a.m.)

ఉ.9.30

(విరామానంతరం సభ తిరిగి ఉదయం 9.35 గంటలకు సమావేశమైనది)
(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

---

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(టీఆర్ఎస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు " జై తెలంగాణ, జై జై తెలంగాణ – అసెంబ్లీలో తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి. " అంటూ నినాదాలు చేస్తూ, గౌరవ సభాపతి పోడియం వద్దకు దూసుకొని వచ్చారు)

MR. DEPUTY SPEAKER: I request all the Members to please cooperate.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Please do not obstruct.

(అంతరాయం)

(టీడీపీకి చెందిన గౌరవ సభ్యులు " పార్లమెంటులో తెలంగాణా బిల్లును ప్రవేశ పెట్టాలి " అంటూ వారి స్థానాలలో నిలబడి నినాదాలు చేయసాగారు)

MR. DEPUTY SPEAKER: The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 9.37 am for 15 minutes)

ఉ.10.30

( విరామానంతరం సభ తిరిగి ఉదయం గం.10.38 లకు ప్రారంభమైంది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమం
## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

MR. DEPUTY SPEAKER: All the questions are postponed.

(సభ ప్రారంభం కాగానే తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన సభ్యులు సర్వశ్రీ ఈటెల రాజేందర్, జి. అరవింద రెడ్డి, కె.తారకరామారావు, డి. వినయ భాస్కర్, నల్లాల ఓదెలు, కొప్పుల ఈశ్వర్ మరియు భారతీయ జనతా పార్టీ సభ్యుడైన శ్రీ ఎండల లక్ష్మీనారాయణ స్పీకర్ పోడియం దగ్గర నిలుచుని "జై తెలంగాణ - జై జై తెలంగాణ", "అసెంబ్లీలో తెలంగాణ తీర్మానాన్ని వెంటనే ప్రవేశపెట్టాలంటూ" నినాదాలు చేస్తూ, ప్లకార్డులు పట్టుకుని సభకు అంతరాయం కల్గించసాగారు).

(అదే సమయంలో మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు, శ్రీమతి కొండా సురేఖ, సర్వశ్రీ కె.రామచంద్రా రెడ్డి, జి. శ్రీకాంత్ రెడ్డి, బాలినేని శ్రీనివాస రెడ్డి, బి.గురునాథ రెడ్డి తదితరులు "జోహార్ వైఎస్ఆర్" అని, "వైఎస్ఆర్ ఆశయాలకు తూట్లు పొడవద్దు'' అంటూ నినాదాలు చేస్తూ, ప్లకార్డులు పట్టుకుని సభకు అంతరాయం కల్గించసాగారు.).

MR. DEPUTY SPEAKER: Please resume your seats. Now, let us go to Zero Hour.

(మరోవైపు ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన కొంత మంది సభ్యులు సర్వశ్రీ డా.నాగం జనార్దన్ రెడ్డి, డా.ఎస్. వేణుగోపాలాచారి, డి. ఉమామహేశ్వరరావు, శ్రీమతి డి. అనసూయ, ఎ. అన్నపూర్ణమ్మ తదితరులు "తెలంగాణ తీర్మానాన్ని సభలో ప్రవేశ పెట్టాలి" అంటూ నినాదాలు చేస్తూ, ప్లకార్డులు పట్టుకుని సభకు అంతరాయం కల్గించసాగారు).

MR. DEPUTY SPEAKER: కూర్చోండమ్మా. Please sit down. దయచేసి కూర్చోండి. Let's go to Zero Hour now. దయచేసి కూర్చోండి.

ఉ.10.40

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : దయచేసి కూర్చోండి.

( కొందరు తెలుగుదేశం పార్టీ సభ్యులు 'పార్లమెంట్‌లో తెలంగాణా తీర్మానాన్ని తక్షణమే ప్రవేశపెట్టాలి' అన్న ప్లకార్డ్సని ప్రదర్శించారు)

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER : It has already been discussed.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'మహానేత ఆశయాలకు తూట్లు పొడవద్దు' అన్న ప్లకార్డ్సని ప్రదర్శించారు)

డా. నాగం జనార్దనరెడ్డి (నాగర్ కర్నూల్ ): జై తెలంగాణా, జై తెలంగాణా.

(అంతరాయం)

శ్రీ అనం రామనారాయణ రెడ్డి (ఆర్థిక శాఖా మంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేసేదేమంటే, ఈ రోజు మన అత్యంత ప్రధానమైనటువంటి రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. గౌరవ సభ్యులు ప్రశ్నల రూపంలో వివిధ అంశాలపై చర్చించుకొనే అవకాశం ఉంది. సభ్యులందరూ వారి వారి అభిప్రాయాల ప్రకారం, వారి వారి మనోభావాలకు అనుగుణంగా అన్ని చర్చల్లో పాల్గొని, వారి ఆలోచనా విధానాన్ని ఈ రోజు శాసన సభ ద్వారా ప్రజలకు చెప్పుకొనే అవకాశం ఉంది. దయచేసి సభను సజావుగా నడపడానికి అందరు సభ్యులు సహకరించాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

(కొంత మంది సభ్యులు జై తెలంగాణా, జై జై తెలంగాణా అంటూ నినాదాలు చేశారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : పార్లమెంటరీ విలువలను మనం కాపాడుకొందాం. Let us uphold the tradition of our democracy. I request all the Members to please co-operate.

The House is adjourned for 10 Minutes.

**(The House then adjourned for 10 Minutes at 10.43 a.m.)**

**ఉ.11.30**

**( విరామానంతరం సభ ఉదయం 11.35 గంటలకు మరల సమావేశమయింది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )**

## సభా కార్యక్రమం

( సభ మరల ప్రారంభం కాకమునుపే సభలోకి మార్షల్స్ ప్రవేశించటం గమనించిన ప్రతిపక్ష సభ్యులు సభ ప్రారంభం కాగానే అభ్యంతరం వ్యక్తం చేశారు.)

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ) (మైకు లేకుండా ) ః సభకు శోభగా లేదు సార్.....

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట)(మైకు లేకుండా )ః మార్షల్స్‌ను అప్పుడే ఎందుకు పిలిపించారు సార్? ఇదేం కొత్త సాంప్రదాయం?

శ్రీ జి.మల్లేష్.(బెల్లంపల్లి)(మైకు లేకుండా )ః ఏం జరిగిందని మార్షల్స్‌ను పిలిపించారు?

MR. DEPUTY SPEAKER: Please resume your seats. We all have to do the Business of the House. Let us move on to the Zero Hour. From the Congress, do you want to speak in the Zero Hour. Let us move on. Mr. Kondru Murali Mohan Garu.

## జీరో అవర్

శ్రీ కొండ్రు మురళీ మోహన్ (రాజాం)ః అధ్యక్షా, మా ఇచ్ఛాపురంలో ప్రజలు ఆరోగ్యపరమైన సౌకర్యాల కొరత వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు.నియోజకవర్గం పరిధిలోని పది మండలాలలో నివసిస్తున్న ప్రజలందరికీ ఆ ఆసుపత్రే ఆధారం. ఇక్కడ 60 పడకల ఆసుపత్రి ఉండగా దానిని వంద పడకల ఆసుపత్రిగా చేయాలని ముఖ్యమంత్రి గారికి చెప్పటం జరిగింది. దాని మీద చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి గారు అస్యూరెన్స్ ఇచ్చారు. అదే విధంగా అక్కడ డాక్టర్లు కూడా చాలా తక్కువగాఉన్నారు. ఆ ఆసుపత్రిలో సౌకర్యాల కొరత వలన ప్రజలు శ్రీకాకుళం లేదా విశాఖపట్నంలకు వెళ్లవలసి వస్తున్నది. అందుకోసమనే మా ఇచ్ఛాపురంలోని ఆసుపత్రిని వెంటనే వంద పడకల ఆసుపత్రిగా చేయటానికి చర్యలు చేపట్టాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డాక్టర్ డి.ఎల్.రవీంద్రా రెడ్డి (వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సమాధానం పంపిస్తాను.

శ్రీ కె.వెంకట నాగేశ్వర రావు (తణుకు)ః అధ్యక్షా, మా తణుకు నియోజకవర్గంలోని హౌసింగ్ ప్రోగ్రామ్‌కు సంబంధించి ల్యాండ్ అక్విజిషన్ విషయంలో ప్రాబ్లమ్స్ ఉన్నాయి. హౌసింగ్ మినిస్టర్ గారు హౌసింగ్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన ల్యాండ్ అక్విజిషన్ విషయంలో తలెత్తిన ప్రాబ్లమ్స్‌ను తొలగించటానికి

సహకరించాలని, అదే విధంగా ఇంకా ఎక్కువ హౌసింగ్ ప్రోగ్రామ్స్ చేపట్టే విషయంలో కూడా సహకరించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ (గృహనిర్మాణ శాఖా మంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగిన చర్య తీసుకుంటాము.

MR. DEPUTY SPEAKER: You must also come to the rescue of the Chair.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): You must also take us into confidence.

MR. DEPUTY SPEAKER: Sri Julakanti Ranga Reddy Garu........

ఉ.11.40

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ)ః అధ్యక్షా, ఐదో రోజు శాసన సభ నడుస్తోంది. ఈ ఐదు రోజుల నుంచీ వాయిదాల మీద వాయిదాలు వేస్తూ, సమయం వృధా అవుతుంటేనే శాసన సభను నడిపిస్తున్నారు. మీరు ఎవరినైనా సస్పెండ్ చేసిన తర్వాత వాళ్లు బయటకు వెళ్లకపోతే అప్పుడు మార్షల్స్ రావడంలో అర్థం ఉంటుంది. కానీ ఈరకంగా ముందే మార్షల్స్‌ను సభలోకి తీసుకరావడం సరైనది కాదు. ముందు వారిని వెనక్కి తీసుకోండి . రాష్ట్రంలో ఏర్పడిన ఈ అనిశ్చితి పరిస్థితికి కేంద్రంలో వున్న యుపిఏ గవర్నమెంటు, కాంగ్రెస్ పార్టీయే కారణం . మీరు నాన్చుడు ధోరణి అవలంభించడం వల్ల ఈ రోజు రాష్ట్రమంతా పాడైపోతోంది. రాష్ట్రంలో ప్రజల మధ్య ఐక్యత లేకుండా మొత్తం డివిజను వచ్చేసింది. ఉద్యోగుల మధ్య డివిజను, న్యాయవాదుల మధ్య డివిజను, ఎమ్మెల్యేల మధ్య డివిజను, ప్రాంతాల మధ్య డివిజను, ప్రజల మధ్య డివిజను వచ్చింది. ప్రాంతాల వారీగా డివిజను వచ్చి ఈ రోజు రాష్ట్రం నాశనమైపోయింది. దయచేసి ఇంకా రాష్ట్రాన్ని నాశనం చేయకండి. ఈ అనిశ్చితి పరిస్థితి తొలగించి, మీరు తొందరగా ఈ సమస్యను పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం .

శ్రీ జి. మల్లేష్ (బెలంపల్లి)ః మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ చరిత్రలో ఇలాంటి సంఘటనే జరగలేదు. శాసనసభలో పోడియం వద్దకు వచ్చి అగౌరవపరిచే సందర్భం వచ్చినపుడు మార్షల్స్ అవసరమే గానీ అవసరం లేకుండానే మోహరించడం భావ్యం కాదు. పోడియం దగ్గరకు వచ్చి మీ పనికి ఆటంకం కల్పిస్తే మీ పద్ధతి ప్రకారం మీరు చర్యలు తీసుకోండి తప్ప రాకముందే పోలీసులతో నడపడం కరెక్ట్ కాదు. దీనికి ప్రభుత్వ విధానమే కారణం . ప్రభుత్వం క్లియర్‌గా వుంటే అన్నీ క్లియర్ అవుతాయి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం .

శ్రీ గాదె వెంకటరెడ్డి (బాపట్ల)ః స్పీకర్ సార్, కృష్ణా డెల్టా ప్రాంతానికి ప్రాణప్రదమైన ప్రాజెక్టు పులిచింతల ప్రాజెక్టు . దాన్ని సత్వరమే పూర్తి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. తప్పకుండా చేయాలని

ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రెండోది – 50 సంవత్సరాల చరిత్రలో ఈ విధంగా బడ్జెట్ సమావేశాలను అడ్డుకోవడం, ప్రజా సమస్యలు పట్టకుండా వ్యవహరించడం జరగలేదు. తెలుగుదేశం పార్టీ నుంచి కొంతమంది, టిఆర్‌యస్ పార్టీ నుంచి కొంతమంది ఈ విధంగా చేయడం దురదృష్టకరం . దీన్ని అందరూ ఖండించవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం .

## 2011-2012 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

ఆర్థిక శాఖామాత్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి 2011-2012ఆర్థిక సంవత్సరపు బడ్జెటును శాసనసభకు ఉదయం 11.43 గంటలకు సమర్పిస్తూ ప్రసంగించారు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (ఆర్థిక శాఖా మంత్రి): 2011-2012 (అనుబంధం తెలుగు, ఇంగ్లీ షు)

**(బడ్జెట్ ప్రసంగం మధ్యలో అధికార, ప్రతిపక్ష సభ్యుల ప్రతిస్పందనలు..........)**

(బడ్జెట్ ప్రసంగం మొదలు కాగానే సభలో ఉన్న టిఆర్‌యస్ పార్టీ సభ్యులు – జై తెలంగాణా, జై జై తెలంగాణా అంటూ దూసుకువచ్చి ఆర్థిక శాఖామాత్యుల చేతిలో వున్న ప్రసంగ పాఠాన్ని లాక్కోవడానికి ప్రయత్నించారు. )

(టిఆర్‌యస్ పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం – జై తెలంగాణా అంటూ పదేపదే నినాదాలు చేశారు.)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, చాలా దురదృష్టకరం . మొన్న కూడా ఇదే విధంగా గవర్నర్ గారి ప్రసంగాన్ని అడ్డుకున్నారు. ఈ రోజు కూడా వీళ్లు బడ్జెట్ ప్రసంగాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించడం చాలా దురదృష్టకరం .

## ప్రభుత్వ తీర్మానం

### బడ్జెట్ ప్రసంగాన్ని అడ్డుకుంటున్న సభ్యుల సస్పెన్షన్ గురించి

Sir, Under Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I beg to move:

"That the following Members be suspended from the service of the House for one day:

Sri G. Aravinda Reddy
Sri K. Eshwar
Sri N. Odelu
Sri Eatala Rajender
Sri E. Ravinder Reddy
Sri K. Taraka Rama Rao
Sri D. Vinaya Bhaskar."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the following Members be suspended from the service of the House for one day:

Sri G. Aravinda Reddy
Sri K. Eshwar
Sri N. Odelu
Sri Eatala Rajender
Sri E. Ravinder Reddy
Sri K. Taraka Rama Rao
Sri D. Vinaya Bhaskar."

(Pause)

The motion was adopted and the above said Hon'ble Members were suspended from the service of the House for one day.

MR. DEPUTY SPEAKER: I request the Members to withdraw from the House.

(When the suspended Hon'ble Members refused to leave the House and began raising slogans surrounding the Hon'ble Finance Minister marshals carried them away from the House )

(సభలో వున్న టిడిపి సభ్యులు తమ తమ సీట్లలోంచి లేచి నిలబడి – ఆర్థిక శాఖామంత్రి ప్రసంగం మొదలైనప్పటి నుంచీ చివరి వరకు అభయహస్తం కాదు, భస్మాసుర హస్తం, కరెంటు కోత–బిల్లుల మోత, మద్యం ఫుల్–నీళ్లు నిల్, కాంగ్రెస్ రాజ్యం ప్రజల పాలిట శాపం, జలయజ్ఞం కాదు, ఇది ధన యజ్ఞం – అని రాసి వున్న పేపర్ బ్యానర్లు ప్రదర్శిస్తూ గట్టిగా నినాదాలు చేశారు.)

పేజీ నెం .3, పేరా నెం .8 ....
(అభయ హస్తం కాదు, ఇది భస్మాసుర హస్తం అని తెలుగుదేశం పార్టీ సభ్యులు అన్నారు. )

MR. DEPUTY SPEAKER: I request the Hon'ble Finance Minister to continue reading the Annual Financial Statement.

(At this juncture, the Hon'ble Members of C.P.I and C.P.I (M) rushed towards the Podium and began raising slogans. పార్లమెంటులో తెలంగాణా బిల్లు పెట్టాలి, శాసనసభలో తెలంగాణాపై తీర్మానం పెట్టాలి అంటూ పదేపదే గట్టిగా నినాదాలు చేశారు. )

## ప్రభుత్వ తీర్మానం

### బడ్జెట్ ప్రసంగాన్ని అడ్డుకుంటున్న మరి కొందరు సభ్యుల సస్పెన్షన్ గురించి

SRI KANNA LAKSHMINARAYANA: Sir, Under Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I beg to move:

"That the following Members be suspended from the service of the House for one day:

Kum. B. Chandravathi
Sri G. Mallesh
Sri K. Sambasiva Rao
Sri V. Yadagiri Rao
Sri E. Lakshmi Narayana."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the following Members be suspended from the service of the House for one day:

Kum. B. Chandravathi
Sri G. Mallesh
Sri K. Sambasiva Rao
Sri V. Yadagiri Rao
Sri E. Lakshmi Narayana."

(Pause)

The motion was adopted and the above said Hon'ble Members were suspended from the service of the House for one day.

(At this juncture, Sri G. Mallesh and. Sri G. Kishan Reddy left the House. )

## 2011-2012 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ (కొనసాగింపు)

పేజీ నెం .7, పేరా నెం .18

''ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తల లోగిళ్లు, ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా మద్యం, కరెంట్ కోత-బిల్లుల మోత – ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం, నేతన్నకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని ప్రభుత్వం నశించాలి, హామీ ప్రజలకు-ఉపాధి కాంగ్రెసోళ్లకు'' అని టిడిపి సభ్యులు నినాదాలు చేశారు.

పేజీ నెం .11 పేరా నెం .28

''జలయజ్ఞం కాదు, ఇది ధన యజ్ఞం ... తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయని ప్రభుత్వం నశించాలి'' అని టిడిపి సభ్యులు నినాదాలు చేశారు.

పేజీ నెం .17 పేరా నెం .51

అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.

పేజీ నెం.19 పేరా నెం.57

''ప్రభుత్వ ఖజానాకు కోట్లు-ఫీజు రీయింబర్స్‌మెంటుకు తూట్లు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయని ప్రభుత్వం నశించాలి, హాస్టల్ ఫీజు చెల్లించని ప్రభుత్వం నశించాలి, యస్సీ,యస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థుల ఫీజులు చెల్లించలేని ప్రభుత్వం నశించాలి, విద్యార్థులకు సక్రమంగా బట్టలు అందించలేని ప్రభుత్వం నశించాలి'' అని టిడిపి సభ్యులు నినాదాలు చేశారు.

పేజీ నెం .21 పేరా నెం .63

''సంక్షేమం లేదు, అంతా సంక్షోభమే, పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం నశించాలి, ఇది సంక్షేమం కాదు, సంక్షోభం నాయనా'' అని టిడిపి సభ్యులు అన్నారు.

పేజీ నెం .23 పేరా నెం.67

''గిరిజనుల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం నశించాలి, గిరిజనులకు మౌలిక వసతులు కల్పించలేని ప్రభుత్వం నశించాలి'' అని టి.డి.పి. సభ్యులు నినాదాలు చేశారు.

పేజీ నెం.24 పేరా నెం.72

''మైనారిటీలకు న్యాయం చేయలేని ప్రభుత్వం నశించాలి'' అని టిడిపి సభ్యులు అన్నారు.

పేజీ నెం.25 పేరా నెం.75

''మీ ప్రభుత్వానికి కావాలి విటమిన్లు '' అని టిడిపి సభ్యులు శ్రీ పి.కేశవ్ వ్యాఖ్యానించారు.

పేజీ నెం.27 పేరా నెం .80

''అభయ హస్తం కాదు అది, భస్మాసుర హస్తం'' అని టిడిపి సభ్యులు అన్నారు.

పేజీ నెం .28 పేరా నెం .83

గ్రామాలలో మంచినీళ్లు దొరకవు గానీ మద్యం మాత్రం పుష్కలంగా దొరుకుతోంది .. అని టిడిపి సభ్యులు శ్రీ డి.నరేంద్ర కుమార్ వ్యాఖ్యానించారు. గ్రామాలలో సిసి రోడ్లు వేయలేని ప్రభుత్వం నశించాలన్నారు.

పేజీ నెం .31 పేరా నెం.93

అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.

పేజీ నెం.35 పేరా నెం .102

అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.

(బడ్జెట్ ప్రసంగం ముగియగానే తెలుగుదేశం పార్టీ సభ్యులు ....'' గోవిందా గోవింద'' అని పదేపదే నినాదాలు చేశారు.)

MR. DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 9.00 A.M on 25.02.2011.

(The House then adjourned at 12. 39 P.M to meet again at 9.00 A.M on Friday, the 25th February, 2011.)

****